Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక


- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్




సంపుటి : 01 సంచిక : 165 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 24-06-2025 పేజీలు :12 వెల :2/-

## వాళ్లు 5 ఏళ్లలో సాధించలేనిది మేం ఏడాదిలో సాధించాం!: మంత్రి నారా లోకేశ్

జూన్ 4... రాష్ట్ర చరిత్రను మార్చిన రోజు, ప్రజాస్వామ్యం గెలిచిన రోజు... బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం ఏంటో మరోసారి తెలిసిన రోజు అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలనకు ఏడాది నిండిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లోకేశ్ ప్రసందించారు. అందరూ కూటమి గెలిచింది, టీడీపీ గెలిచింది, జనసేన గెలిచింది, బీజేపీ గెలిచింది అంటున్నారు... గెలిచింది కూటమి కాదు గెలిచింది ప్రజలు అని స్పష్టం చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్.. 175కి 164 స్థానాలులతో ప్రజలు రికార్డులు బద్దలు కొట్టారు... చరిత్రను తిరగరాశారు... ఇది ప్రజా విజయం అని లోకేశ్ అన్నారు.వాళ్లు ఐదేళ్లలో సాధించలేనిది మనం ఏడాదిలో సాధించాం. అన్ని సమస్యలు పరిష్కరించేసాం అని నేను చెప్పడం లేదు. ఇంకా చెయ్యాల్సింది ఎంతో ఉంది. గత ప్రభుత్వానికి వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టింది. మన చంద్రన్న కేవలం ఒకే ఒక్క సంతకంతో పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచారు. దేశంలో ఏ రాష్ట్రము 4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు



## లక్ష టన్నుల బాస్మతి రవాణా బంద్



పశ్చిమాసియా యుద్ధవాతావరణం నేపథ్యంలో బియ్యం ఎగుమతి దేశాలకు ఇబ్బంది ఏర్పడుతోంది. తాజా పరిణామాలతో భారతదేశపు ప్రత్యేక రకం బాస్మతి బియ్యం ఎగముతులు నిలిచిపొయ్యాయి. దాదాపు లక్ష టన్నుల వరకూ బాస్మతి బియ్యం రవాణా నౌకాశ్రయాలలో నిలిచిపోయింది. ఇండియా నుంచి ఇరాన్‌కు వెళ్లాల్సిన బాస్మతి బియ్యాన్ని భారత్‌లోని రేవు పట్టణాలలోనే నిలిపివేశారు. ప్రస్తుత ఘర్షణల దశలో సరుకు రవాణా ప్రమాదకరం అయింది. అందుకే దీనిని ముందుగానే నిలిపివేయాల్సి వచ్చినట్లు ఆలిండియా రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ఓ ప్రకటనలోఓ తెలిపింది.




ప్రియమైన సోదరా, నీ జ్ఞాపకాలతో ఈ రోజు గడుపుతున్నాను. నువ్వు దూరమయ్యావన్న బాధ ఇంకా నన్ను వెంటాడుతోంది. నువ్వు నాతో లేవన్న నిజం తట్టుకోవడం చాలా కష్టం. కానీ, నువ్వు ఎప్పుడూ నా హృదయంలో ఉంటావు. నీ మరణం నా హృదయాన్ని ఇంకా బాధపెడుతోంది, కానీ నీ జ్ఞాపకాలు బాధను తగ్గిస్తున్నాయి.ఒక్క క్షణంలో నువ్వు మాయమైపోయావు, కానీ నీ ప్రేమ శాశ్వతంగా ఉంటుంది.జీవితం నిన్ను చాలా త్వరగా తీసుకెళ్లింది, కానీ నా హృదయంపై నీ ప్రభావాన్ని ఏదీ తుడిచివేయలేదు.నువ్వు అకస్మాత్తుగా లేకపోవడం తుఫానులా అనిపిస్తుంది, కానీ నేను నీ సూర్యరశ్మిని నాలో మోసుకెళ్తాను.నీ ప్రేమ, నవ్వు, జ్ఞాపకాలు ఎప్పటికీ నన్ను నడిపిస్తాయి.

-మీ అన్నయ్య భాస్కర్






## అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

- ఖతార్, కువైట్,ఇరాక్, బహ్రెయిన్‌లో స్థావరాలపై క్షిపణి దాడులు
- దోహా ఎయిర్‌బేస్‌పై ఆరు

మిస్సైళ్లతో విరుచుకుపడ్డ టెహ్రాన్, పలు చోట్ల పేలుళ్ల శబ్దాలు అడ్డుకునేందుకు సర్వశక్తులు ఒడ్డిన ఖతార్ సిచ్యుయేషన్ రూమ్‌కు అమెరికా

2లో

## జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు - హోం మంత్రి అనిత

- కారు కింద పడిన వ్యక్తిని లాగి పక్కన పడేశారు: జగన్ ట్వీట్ కు హోంమంత్రి అనిత కౌంటర్
- పల్నాడు ఘటనపై జగన్ ట్వీట్‌ను ఖండించిన హోంమంత్రి అనిత
- జగన్ వ్యాఖ్యలు హింసను ప్రోత్సహించేలా ఉన్నాయని ఆరోపణ



2లో